# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,

తేది : 28.12.2018

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. – జె.ప్రభాకర్**

**ఆర్యా!**

**విషయం : మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు వారికి అప్పగించవద్దని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.....**

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

2003 నుండి సుమారు 85 వేల మంది డ్వాక్రా మహిళలు ఈ పథకాన్ని నిర్వహిస్తూ ఉపాధిని పొందుతున్నారు. ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం అక్కడే వండడం వల్ల విద్యార్థులకు అనారోగ్యం కలిగిన సంఘటనలు లేవు. మిడ్డే మీల్స్ కార్మికులు సకాలంలో బిల్లులు, బకాయిలు రాకపోయినా సర్దుబాటు చేస్తూ దాదాపు 17 సంవత్సరాలనుండి సమర్థవంతంగా పథకాన్ని నిర్వహించారు.

ఇప్పుడు వీరిని కాదని ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీలకు పథకాన్ని అప్పజెప్ప పూనుకోవడం సౌకర్యం రీత్యా చూసినా, ఖర్చు రీత్యా చూసినా సరికాదు. ప్రైవేటు సంస్థలకు అప్పగించిన చోట భోజనం సమయానికి అందకపోవడం, నాసిరకం భోజనంతో పిల్లల ఆరోగ్యం దెబ్బ తిన్న సంఘటనలే గాక భోజనం వృధా అవుతోంది. పైగా కొన్ని సంస్థలు శాఖాహారం మాత్రమే సరఫరా చేస్తామంటున్నారు. భోజనం సరిగా లేక పిల్లలు అరకొర తిండితో సరిపుచ్చుకుంటున్నారు.

మహిళా సాధికారత లక్ష్యంగా పని చేస్తున్నామనే ప్రభుత్వం ఇలా తాము ప్రవేశపెట్టిన పథకానికి తామే తూట్లు పొడవడం సమంజసం కాదు. మహిళల ఉపాధిని దెబ్బతీసేదిగానూ, పిల్లలకు పోషకాహారం అందనీయకుండా చేయడమే అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అంశాన్ని గమనంలోకి తీసుకుని మిడ్డేమీల్స్ కార్మికుల ద్వారానే పథకాన్ని నిర్వహించాలి. పకడ్బంధీగా అమలుకు కనీస మౌలిక సదుపాయాలతోపాటు సబ్సిడీ గ్యాస్ అందించాలి. నెలనెలా బిల్లులు సక్రమంగా చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి